GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 29-9-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# సాగర్‌లో నీరుంటే పంటలకు ఇవ్వకుండా ఎందుకుంటాం?

## బీఆర్ఎస్ ధర్నాలు హాస్యాస్పదం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





సాగర్‌లో నీరుంటే పంటలకు ఇవ్వకుండా ఎందుకుంటాం?

సన్నబియ్యంతో 3.48 కోట్ల మందికి లబ్ధి..

మిర్యాలగూడలో 6 ఎత్తిపోతల పథకాలు పూర్తి చేస్తాం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 28:** నాగార్జునసాగర్ జలాల కోసం బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సాగర్ జలాశయంలో సరిపడా నీరు ఉంటే పంటలకు విడుదల చేయకుండా ప్రభుత్వం ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉందన్న విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా అని వ్యాఖ్యానించారు.మిర్యాలగూడలోని ఎస్వీ గార్డెన్స్‌లో సోమవారం తెల్ల రేషన్‌కార్డుదారులకు స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు.

### 3.48 కోట్ల మందికి సన్నబియ్యం

రాష్ట్రవ్యాప్తంగా 3.48 కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఉచితంగా అందిస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అర్హులైన పేదలకు 2024లో 1,01,688 కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశామని చెప్పారు. ప్రతి గ్రామానికి ఒక రేషన్ దుకాణం ఉండేలా త్వరలో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

మిగతా 2లో





# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం.. ప్రజావాణి

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, చట్టపరమైన పరిష్కారం అందించేందుకు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుదారులను ఎస్పీ నేరుగా కలిసి వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల వివరాలు, పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోయినా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతు సంక్షేమంలో సహకార సంఘాలది కీలకపాత్ర..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** రైతుల సంక్షేమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని పిఎసిఎస్ చైర్మన్ యెన్నం శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మహాజనసభను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సహకార సంఘాలు ఎంతో ఉపయోగకరంగా పనిచేస్తాయని అన్నారు.రైతులకు అవసరమైన సమయంలో రుణ సదుపాయాలు కల్పించడంతో పాటు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలను అందించడంలో సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు అమ్మకాల ప్రక్రియను కొనసాగించినప్పుడే సహకార సంఘాలు బలపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అందుకు అనుగుణంగా రైతులు, పాలకవర్గం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు వ్యవసాయ రంగం కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.పిఎసిఎస్ ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించి రైతులకు, ఎరువులు, బడ్జెట్ సమావేశాలుపై పలు కీలక ప్రతిపాదనను ఆమోదించారు.

# సాగర్‌లో నీరుంటే పంటలకు ఇవ్వకుండా ఎందుకుంటాం?



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముతక బియ్యాన్ని ప్రజలు వినియోగించక అక్రమ మార్కెట్‌కు తరలిపోయేదని మంత్రి ఆరోపించారు. తమ ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తూ పేదలకు మేలు చేస్తోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గతంలో 86,960 రేషన్‌కార్డులు ఉండగా.. కొత్తగా 1,01,688 కార్డులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం స్మార్ట్ రేషన్‌కార్డుల సంఖ్య 1,00,526కు చేరిందన్నారు. గతంలో 2.56 లక్షల మందికి రేషన్ బియ్యం అందుతుండగా.. అదనంగా 42 వేల మందిని చేర్చి ప్రస్తుతం 2,98,590 మందికి సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో వారంలోగా కొత్త రేషన్ దుకాణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

**ఆరు ఎత్తిపోతల పథకాలు పూర్తి చేస్తాం**

మిర్యాలగూడ నియోజకవర్గంలో గత ప్రభుత్వం రూ.878 కోట్లతో ఆరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు శంకుస్థాపనలు చేసిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.175 కోట్లు మంజూరు చేసి పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. దున్నపోతులగండి, బత్తలపాలెం, కేశవాపురం, వీర్లపాలెం, నెల్లికల్ తదితర ఎత్తిపోతల పథకాలను ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.బ్రాహ్మణ వెల్లేముల, ఉదయ సముద్రం, ఐటీపాముల ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను జూన్ 2028 నాటికి పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. నక్కలగండి, డిండి ప్రాజెక్టులను సైతం పూర్తి చేస్తామని చెప్పారు.

**మిర్యాలగూడకు మరిన్ని హామీలు**

మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మిర్యాలగూడ పట్టణ ఫ్లైఓవర్ ఫైలును క్లియర్ చేస్తామని, బస్టాండ్ ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో సాగర్ నుంచి సాగునీటి విడుదలపై ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పంటలను కాపాడటంతో పాటు చెరువులను నింపడం, హైదరాబాద్‌కు తాగునీరు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు.ఎమ్మెల్సీ కె.శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వం సన్నబియ్యం, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లతోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పెండింగ్ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలని, అర్హత ఉన్న ప్రతి గ్రామానికి రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరారు. మిర్యాలగూడలో ఎన్ఎస్పీ స్థలంలో తహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నిధులు కేటాయించాలని, యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ నిర్వాసితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**కార్డు ద్వారా పూర్తి వివరాల ట్రాకింగ్**

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్‌కార్డులతో లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ట్రాక్ చేసే అవకాశం ఉంటుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల జనాభాకు గాను 1,01,688 స్మార్ట్ రేషన్‌కార్డులు అందించామని తెలిపారు. రూ.11 కోట్ల సబ్సిడీతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధ, వైస్ చైర్మన్ గుడిపాటి నవీన్, ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ రాంపతీనాయక్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# డీజేల దూకుడుకు బ్రేక్.. ప్రశాంతంగా వినాయక నిమజ్జనం.

**చింతకాని ఎస్ఐ నరేశ్‌కు బీఆర్ఎస్ నాయకుల అభినందనలు.**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** గణేష్ నవరాత్రుల సందర్భంగా చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలను బీఆర్ఎస్ నాయకులు అభినందించారు. నిబంధనలకు అనుగుణంగా నిమజ్జనాలు నిర్వహించేలా డీజేల వినియోగంపై నియంత్రణ చర్యలు చేపట్టిన చింతకాని ఎస్ఐ జి. నరేశ్‌ను బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు కలిసి ఘనంగా సత్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందని నాయకులు తెలిపారు. అధిక శబ్దంతో కూడిన డీజేల వినియోగాన్ని నియంత్రించడం వల్ల ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించేందుకు అవకాశం కలిగిందన్నారు. నిమజ్జన వేడుకల్లో భద్రత, శాంతిభద్రతలకు ప్రాధాన్యమిస్తూ ఎస్ఐ నరేశ్ తీసుకున్న చర్యలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. పోలీసుల సూచనలకు ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీలు సహకరించడం వల్ల మండలంలో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా సాగాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేశ్‌కు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.






# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా ఆలకించి, సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పంపించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 65 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇందులో సంగారెడ్డి డివిజన్‌కు 12, నారాయణఖేడ్ డివిజన్‌కు 5, జహీరాబాద్ డివిజన్‌కు 5, కలెక్టరేట్‌కు 43 దరఖాస్తులు అందాయి. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి వినతులు అందలేదు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పోలీస్, సోషల్ వెల్ఫేర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మహిళా--శిశు, వికలాంగులు--వయోవృద్ధుల సంక్షేమం, పీసీబీ, ఎల్‌డీఎం, వైద్య ఆరోగ్య, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్‌రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## జూపల్లి గ్రామంలో ఘనంగా గ్యార్మి ఉత్సవాలు


**ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారకొండ మండలం జూపల్లి గ్రామంలో గ్యార్మి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్యార్మి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్థుల ఆప్యాయతను స్వీకరించారు. గ్రామంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, సర్పంచ్ అనూష జగపతి, ఉపసర్పంచ్ రియాజ్, వెల్దండ మండల బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య, సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య, పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్, పాపా, మట్ట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బర్కం గణేష్, శ్రీను, వార్డు సభ్యులు షబీర్, శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు ఎస్.కె. బాలామియా, మైబు యాదవ్, దేరంగుల శ్రీరాములు, బిక్షపతి, తాజ్ బాయ్, సిరాజ్, అజ్జు బాయ్, సత్యం యాదవ్, ప్రశాంత్, షఫీ తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**ఈ నెల 29 నుంచి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పాఠశాల విద్యార్థుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి వివిధ పాఠశాలల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు క్లబ్ పీఆర్వో ఎం.ఏ. పాషా తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షల్లో కంటి చూపు మందగించిన విద్యార్థులను గుర్తించి, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల కంటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య సేవలను పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎం.ఏ. పాషా ఒక ప్రకటనలో కోరారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన దువాసి సన్యాకు అభినందనలు

**చదువుకు ఆర్థిక సహాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి, నాగులు నాయక్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దువాసి అంజయ్యను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య కుమార్తె దువాసి సన్యా ఎంబీబీఎస్ సీటు సాధించిన విషయం తెలుసుకుని ఆమెను ఘనంగా అభినందించారు. వైద్య విద్యలో సీటు సాధించిన సన్యాను శాలువాతో సత్కరించి, చదువు కొనసాగించేందుకు తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. జిల్లా నాయకులు నాగులు నాయక్ సైతం విద్యార్థిని చదువుకు ప్రోత్సాహంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడం అభినందనీయమన్నారు. దువాసి సన్యా పట్టుదలతో చదివి వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పేద, గ్రామీణ ప్రజలకు సేవలందించే మంచి వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు జోగయ్య, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ బాలు లక్ష్మయ్య, మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వెల్దండ మండల బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య, ఉపసర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య, పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్, పాప, వెంకటయ్య, బాలరాజ్, మట్ట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రవి కుమార్, నర్సింహా, మహేష్, బాబురావు, బర్కం గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యకు ఉప్పల వెంకటేష్ ఆర్థిక భరోసా

**కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు నిరుపేద విద్యార్థులకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం**





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు అండగా నిలుస్తూ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు. తలకొండపల్లి మండలం అంతరం గ్రామానికి చెందిన బొరిగే అరుణ్ కుమార్, కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థిని మల్లీశ్వరి నాయక్ ఇటీవల ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించారు. వైద్య విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక సహాయంగా ఉప్పల వెంకటేష్ ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున మొత్తం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్య విద్యలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి విద్యాభ్యాసానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఉప్పల వెంకటేష్ తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, హాజిలాపూర్ గ్రామ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, అంతరం మాజీ సర్పంచ్ రాములు, హర్యానాయక్ తండా సర్పంచ్ కొర్ర శిరీష కృష్ణ నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పాండు నాయక్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు దారమోని గణేష్, సిద్ధమోని నరేష్ గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విమలక్కను ఆకట్టుకున్న శ్రీనివాస్ పెన్సిల్ చిత్రం.

**క్రైమ్ మిర్రర్ సంస్థాన్ నారాయణపురం:-** ప్రజా గాయని, తెలంగాణ ఉద్యమ కళాకారిణి విమలక్క 50 వసంతాల ప్రజాపాట కార్యక్రమం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్ హాజరయ్యారు. విమలక్కపై తనకున్న ప్రత్యేక అభిమానం, గౌరవానికి గుర్తుగా శ్రీనివాస్ ఆమె చిత్రాన్ని పెన్సిల్‌తో అత్యంత అద్భుతంగా చిత్రించారు. ఎంతో నైపుణ్యంతో, సహజత్వం ఉట్టిపడేలా గీసిన ఈ చిత్రాన్ని కార్యక్రమంలో విమలక్కకు స్వయంగా అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ.. “తమ్ముడు శ్రీనివాస్ ఎంతో అభిమానంతో గీసిన నా చిత్రం అద్భుతంగా ఉంది” అని ప్రశంసించారు. అనంతరం సభలో పాల్గొన్న వారందరికీ ఆ చిత్రాన్ని చూపిస్తూ శ్రీనివాస్ ప్రతిభను అభినందించారు. తనపై అభిమానం చూపుతూ ఇంత అందమైన చిత్రాన్ని గీసి తీసుకొచ్చిన శ్రీనివాస్‌కు విమలక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన అభిమాన కళాకారిణి విమలక్క 50 వసంతాల ప్రజాపాట వేడుకల్లో స్వయంగా తాను గీసిన చిత్రాన్ని ఆమెకు అందజేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విమలక్క తన చిత్రాన్ని సభలో అందరికీ చూపించి అభినందించడం తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతి అని ఆయన పేర్కొన్నారు.



# సింగంపల్లికి అనుకూల సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలి

**మండల అభివృద్ధి అధికారికి గ్రామ సర్పంచ్, గ్రామస్తుల వినతి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మండలంలోని సింగంపల్లి గ్రామానికి అనుకూల సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సనమోని ఆధ్వర్యంలో గ్రామస్తులు మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రస్తుతం సింగంపల్లి గ్రామానికి ఒక బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ, దాని సమయాలు గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, మహిళలకు అనుకూలంగా లేవని తెలిపారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో గ్రామానికి చేరుకుని, ఉదయం 5 గంటల సమయంలో తిరిగి వెళ్లే విధంగా బస్సు నడుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు తమ విధులకు హాజరయ్యేందుకు అనుకూలంగా ఉండే విధంగా ఉదయం 8 గంటల నుంచి 9 గంటల మధ్య, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్య బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా మాల్ నుంచి ఆమనగల్లు వైపు వచ్చే బస్సును సింగంపల్లి గ్రామం మీదుగా నడిపించే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ మార్గంలో గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల అదనపు దూరం పెరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని కూడా అధికారులు పరిశీలించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అయినా సింగంపల్లి గ్రామానికి సరైన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు..గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సు సమయాలను మార్చడంతో పాటు, అదనపు బస్సు సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ సనమోని విజ్ఞప్తి చేశారు.

# మాదకద్రవ్యాలకు నో చెప్పండి!

**ఆరోగ్యకరమైన జీవితానికి పునాదులు వేయండి: డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**

**'నషా ముక్త్ భారత్'లో భాగంగా విద్యార్థులకు అవగాహన.. ప్రతిజ్ఞ**






**మంచిర్యాల, సెప్టెంబరు 28( క్రైమ్ మిర్రర్):** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. 'నషా ముక్త్ భారత్'లో భాగంగా సోమవారం జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ డ్రగ్స్, గుట్కా, పొగాకు, ఖైనీ వంటి మత్తు పదార్థాల వినియోగంతో క్యాన్సర్, శ్వాసకోశ, జీర్ణ సంబంధిత వ్యాధులు, గుండెపోటు, మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వ్యసనాల కారణంగా కుటుంబ బంధాలు దెబ్బతినడంతోపాటు సామాజిక సమస్యలు కూడా ఏర్పడతాయని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరో తరగతి నుంచి కళాశాల స్థాయి వరకు విద్యార్థులను చైతన్యపరిచేలా జిల్లాలోని పీహెచ్సీలు, సీహెచ్సీలు, పాఠశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్, సీహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్ శ్రీనివాస్, ఆర్బీఎస్కే వైద్యులు, హెచ్ఎం బండి రమేష్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 6 న ఛలో ఉస్మానియా

**ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ ను జయప్రదం చేయండి**

**బోయ లింగస్వామి మాదిగ**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, అక్టోబర్ 6 న ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జాతీయ సభ నిర్వహిస్తున్నట్లు ఎంఆర్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలు తెలిపారు అలాగే విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఎంఎస్ఎఫ్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# షాది ముబారక్ చెక్కు పంపిణీ

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఉమర్ ఫారూఖ్ కూతురి వివాహం గత కొన్ని నెలల క్రితం కాగా సోమవారం వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్నటువంటి 1,00,116 రూపాయల షాదీ ముబారక్ చెక్కు ను ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి , నారాయణపురం గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి, నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ సభ్యులు , పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కర్ చారి,ఎండి అలిమ యూసుఫ్, సభావాత్ రఘు నాయక్, ఆర్ఐ జుబేర్ ,జిపిఓ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి, కారోబర్ పున్నశీ యాదగిరి, బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## భగత్ సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

**బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపూరం:-** స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే భగత్ సింగ్ చేసిన పోరాటం, చూపిన ధైర్యం, చేసిన త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా, యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నేటి యువత ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్తీక్ గౌడ్ అన్నారు. భగత్ సింగ్ చూపిన ధైర్యం, నిబద్ధత, దేశభక్తి యువతకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, బీసీ యువజన సంఘం నాయకులు బైకని నరేందర్, సూర్వి వెంకటేష్, విజయ్, మురళి తదితరులు పాల్గొని భగత్ సింగ్‌కు నివాళులర్పించారు. **"భగత్ సింగ్ అమర్ రహే.. జై హింద్..!"**



# పోలీసులను సన్మానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా, భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా గణేష్ ఉత్సవాల వేడుకలను విజయవంతం చేయడంలో భాగస్వాములైన పోలీసు యంత్రాంగాన్ని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కృతజ్ఞతా భావంతో బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ మరియు బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ లను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కల్లెం నిరంజన్ రెడ్డి, కమిటీ పెద్దలు వంగేటి లక్ష్మారెడ్డి, సమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుంట సత్యనారాయణ రెడ్డి, వంగేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా మరియు విజయవంతంగా జరిగేందుకు సహకరించిన పోలీసు శాఖ, ప్రభుత్వ అధికారులు, కమిటీ సభ్యులు, బాలాపూర్ గ్రామ ప్రజలు, భక్తులు మరియు ప్రతి ఒక్కరికీ బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకీడు మండల కేంద్రంలో బ్యాంకును ఏర్పాటు చేయాలి

**ప్రజావాణిలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సతీష్ వినతి**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** పాలకీడు మండల కేంద్రంలో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సోమవారం పాలకీడు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందించారు . అనంతరం మాట్లాడుతూ ప్రజలు పడుతున్న సమస్యలను ఎంపీడీవో కి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకీడు మండలం కొత్తగా ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న స్థానిక ప్రజల అవసరాల కోసం కనీసం ఇప్పటివరకు ఒక్క బ్యాంకు కూడా ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు తక్షణమే ఎంపీడీవో కలెక్టర్ కి మండలంలోని బ్యాంకు సమస్యను తెలియజేసి వెంటనే మండల కేంద్రంలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించి ప్రజల అవసరాల కోసం తప్పక బ్యాంకును ఏర్పాటు చేసి సామాన్యుల ఇబ్బందులు తొలగించాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో తీర్దాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# హన్మాపురం దళిత యువకులపై దాడి చేసిన పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలి

**దళితుల రక్షణ కోసం గ్రామంలో పోలీసు టికెట్ ఏర్పాటు చేయాలి** | **గాయపడిన దళిత యువకులకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని వైద్యం చేయించాలి**

**ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం** | **తక్షణం గ్రామాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ సందర్శించాలి**

**రౌండ్ టేబుల్ సమావేశం పాల్గొన్న నాయకుల హెచ్చరిక**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** భువనగిరి మండలం హన్మపురం గ్రామంలో దళిత యువకులను కులం పేరుతో దూషించి, దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఆ గ్రామ పెత్తందారులు ఏనుగు రాజశేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి మరో 10 మంది నీ తక్షణమే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, దళితుల రక్షణ కోసం గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని, గ్రామాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తక్షణం సందర్శించాలని, గాయపడిన దళిత యువకులకు ప్రభుత్వమే వైద్యం చేయించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సామాజిక ఉద్యమాల నేత బట్టు రామచంద్రయ్య, పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు రవివర్ధన్, మాజీ సభ్యులు బర్రె సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో హన్మాపురం గ్రామంలోని దళిత యువకులపై అగ్రకుల పెత్తందారుల అమానుష దాడిని నిరసిస్తూ దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని " రౌండ్ టేబుల్ " సమావేశం కెవిపిఎస్, డిబిఎస్యు, దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు దేశంలో, రాష్ట్రంలో దళితుల పైన దాడలు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో ప్రతి పండుగ సందర్భంగా ప్రధానంగా ఈ మధ్యకాలంలో జరిగిన బోనాలు మరియు వినాయక నిమజ్జనం సందర్భంగా దళితులపై విపరీతమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగాయని అన్నారు. 79 సంవత్సరాల భారతావనిలో నేటికీ దళితులకు రక్షణ లేదని అన్ని రంగాలలో వివక్షత గురవుతూనే ఉన్నారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, దళితుల రక్షణ కోసం ఉన్న చట్టాలు ఏమాత్రం దళితులకు ఉపయోగపడుతున్న పరిస్థితి లేదని తెలిపారు. దళితులకు రక్షణ కల్పించవలసిన పోలీసు యంత్రాంగము, పాలకులు కూడా అగ్రవర్ణాల వైపు ఉంటున్నారు తప్ప దళితుల వైపు ఉండే పరిస్థితి నేటికీ లేదని విమర్శించారు. పౌర హక్కుల దినోత్సవం ప్రతినెల ప్రజలను ఎడ్యుకేట్





చేయడానికి, వివక్షత, అంటరానితనం పాటిస్తే నేరం అనే విధంగా గ్రామాలలో తెలియజేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని పౌర హక్కుల దినాన్ని కూడా అధికారులు తమ లెక్కల కోసం దళితవాడకుపోయి తూతూ మంత్రంగా నడుపుతున్నారని విమర్శించారు. భువనగిరి పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న హన్మాపురంలో దళితుల పైన దాడులు జరిగి వారం రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీకి,ఆర్డీవో, తహసిల్దారికి ఆ గ్రామాన్ని సందర్శించే పరిస్థితి ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా ఆగ్రామాన్ని సందర్శించి దళితులకు అండగ ఉన్నామని చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణం దళిత యువకుల పైన దాడి చేసిన నిందితులను అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని కొనసాగిస్తామని అవసరమైతే కలెక్టర్ ఆఫీసును కూడా ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కేవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ అధ్యక్షత వహించగా డిబిఎస్ జిల్లా కార్యదర్శి కే. సరూప, దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు కాశిపాక మహేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవేందర్, ఎమ్మార్పీఎస్ (యం) జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్, బీఎస్పీ జిల్లా నాయకులు దాసు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం మాట్లాడగా లావణ్య, సాయి, భరత్, జనార్ధన్, ప్రభాకర్, బాలరాజు, సుధాకర్, మహేందర్, కొండల్ హన్మాపురం గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు కీలకం

**కందుకూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన.. పాల్గొన్న శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నిరసనలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారిజాత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడు శ్రీనివాస్ తదితర శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు



కందుకూరులో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు కీలకమని, ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత పాటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా డీజేలు.. మూడు వాహనాలు సీజ్

**అమీన్పూర్ పోలీసుల చర్యలు.. నిర్వాహకులపై కేసు నమోదు**




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా అధిక శబ్దంతో డీజేలు నిర్వహించిన వారిపై అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బీరంగూడ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని నందారం నరసింహా గౌడ్ ఇంటి వద్ద మూడు డీజే వాహనాలను ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డీజేలు, భారీ డిజిటల్ స్క్రీన్‌లను 27వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 28వ తేదీ ఉదయం 3.30 గంటల వరకు అధిక శబ్దంతో నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో శబ్ద కాలుష్యంతో పాటు ప్రజాశాంతికి భంగం కలగడం, రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు పేర్కొన్నారు. రోడ్డుపై భారీ డిజిటల్ స్క్రీన్‌లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌ను మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు టీఎస్ 39 ఎజ 7569, టీఎస్ 12 ఎ 0661, టీఎ 12 జుజీ 6440 నంబర్లున్న మూడు డీజే వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. డీజే యజమానులు ఇస్సాక్, స్యామ్సన్, విజయ్‌తో పాటు ఆపరేటర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నందారం నరసింహా గౌడ్, సంబంధిత డీజే యజమానులు, ఆపరేటర్లపై బీఎన్ఎస్ సెక్షన్లు 223, 285, 270, 292, 126(2) తో/ష 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భగత్‌సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

**ఓటర్ల జాబితాలో డూప్లికేట్ నమోదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి**

**పటాన్‌చెరువు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** పటాన్‌చెరువు టౌన్‌లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐఆర్ అసెంబ్లీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన త్యాగం, ఆయన దేశభక్తి, ధైర్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా పటాన్‌చెరువు ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో డూప్లికేట్‌గా కనిపిస్తున్న నమోదులను బీఎల్‌ఓల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు రక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ అసెంబ్లీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో పారదర్శకత పాటించాలని, నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మురళి, లక్ష్మణ్, కృష్ణమూర్తి, జగన్‌రెడ్డి, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల కోసం రోడ్డెక్కిన బీజేపీ

- నడ్డివారి గూడెం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు పిల్లి రామరాజు పాదయాత్ర
- గంధంవారి గూడెం మెయిన్ రోడ్ నుంచి అక్కలాయిగూడెం వరకు రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్
- గంధంవారి గూడెం నుంచి నడ్డివారి గూడెం వరకు రహదారిని అభివృద్ధి కోసం పోరుబాట
- లాలాయిగూడెం, చింతభావిగూడెం ప్రాంతాల్లో రోడ్ల సమస్యలను పరిష్కరించాలని ఆందోళన
- కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్
- కలెక్టర్‌కు వినతిపత్రం అంజేసిన రామరాజు, కార్పొరేటర్లు

**నల్లగొండ:** నల్లగొండ జిల్లా కేంద్రంలో రోడ్ల దుస్థితిపై బీజేపీ ఆందోళనకు దిగింది. రోడ్ల పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకులు, నల్లగొండ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. నడ్డివారి గూడెం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సాగిన ఈ పాదయాత్రలో ఆయా డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేట్ అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి!**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 8, 9, 10 డివిజన్లలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని రామరాజు ఆరోపించారు. గంధంవారి గూడెం మెయిన్ రోడ్ నుంచి అక్కలాయిగూడెం, గంధంవారి గూడెం నుంచి నడ్డివారి గూడెం, లాలాయిగూడెం, చింతభావిగూడెం ప్రాంతాల్లో రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు యాదవ్‌తో పాటు 7, 8, 9, 10 డివిజన్లకు చెందిన ప్రజలు మద్దతుగా తరలివచ్చారు. స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు నాయకులు తెలిపారు.

**పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు!**

పిల్లి రామరాజు పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం పాదయాత్రను కొనసాగించి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.

**మంత్రి కోమటిరెడ్డిపై పిల్లి రామరాజు విమర్శలు!**

ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల



సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం సరికాదని అన్నారు. అధికారాన్ని ఉపయోగించి తమను ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రం చుట్టుపక్కల గ్రామాల రోడ్ల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యంగా కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో ప్రజలు రోడ్లు, పారిశుధ్యం, నీటి వసతుల కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్ స్థాయిలో పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

**కలెక్టర్‌కు వినతిపత్రం!**

అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి 7, 8, 9, 10 డివిజన్ల పరిధిలోని రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రోడ్ల పనులను త్వరగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కందుల శ్రీను, పర్వతం శరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన దేవరకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అభిషా?....

**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** నల్గొండ జిల్లా కేంద్రంలో ఇటీవల అక్టోబర్ 27న నిర్వహించిన 11 వ షాటోకాన్ తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో దేవరకొండ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని అభిషా విశేష ప్రతిభ కనబరిచింది. బ్లాక్ బెల్ట్, అండర్-14 ఇయర్స్ విభాగం కుమితే (కుమైట్) ఫైటింగ్ పోటీలలో అభిషా అత్యుత్తమ ప్రదర్శనతో ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ (స్వర్ణ పతకం) కైవసం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో పతకం సాధించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన అభిషాను సోమవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ కలమ్మ, ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల యాజమాన్యం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎమ్/ప్రిన్సిపాల్ కలమ్మ మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో మహిళలు మరియు బాలికలకు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు (సెల్ఫ్ డిఫెన్స్) ఎంతగానో అవసరం. తమను తాము రక్షించుకోవడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్క బాలిక కరాటే నేర్చుకోవాలి. ప్రతి మహిళా రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయిలా ధైర్యసాహసాలతో తయారవ్వాలి అని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థినికి అత్యుత్తమ శిక్షణ అందించి విజేతగా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్స్ సీనియర్ మాస్టర్ శ్రీను ని మాస్టర్ ఆకాష్ ని, వారి కృషిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా కొనియాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఓటు చోరీకి వ్యతిరేకంగా మంచిర్యాలలో కాంగ్రెస్ భారీ నిరసన

**సిఈసి వెంటనే రాజీనామా చేయాలి: డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి డిమాండ్**

**లెక్టరేట్ ఎదుట ధర్నా, సిఈసి దిష్టిబొమ్మ దహనం**


**మంచిర్యాల సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌ను అస్త్రంగా చేసుకుని ఓట్ల తొలగింపుకు కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 1,500 మందికి పైగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్‌ను తన గుప్పెట్లో పెట్టుకుని ఎస్ఆర్ పేరిట కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఓట్లను కుట్రపూరితంగా తొలగిస్తోందని విమర్శించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సిఈసి) జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగం కల్పించిన, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు పరిరక్షించిన ఓటు హక్కును కాలరాసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని, దీనిపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. సిఈసి రాజీనామా చేయకపోతే గ్రామీణ స్థాయి నుండి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్, సిటీ కార్పొరేటర్లు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, ఎస్సీ,ఎస్టీ,బీసీ డాక్టర్, మైనారిటీ సెల్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# రూ.15 వేల లంచం.. ఏసీబీ వలలో నాంపల్లి ఆర్ఐ గోపరాజు

**నాంపల్లి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో, లంచం వ్యవహారం కలకలం రేపింది. ఓ రైతు పౌతి పనికి సంబంధించి 15 వేల లంచం డిమాండ్ చేసినట్లు, వచ్చిన ఫిర్యాదుపై ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నినట్లు సమాచారం. ఆర్ఐ గోపరాజు సూచనల మేరకు, ఆయన అసిస్టెంట్ యాదగిరి ద్వారా 15 వేల నగదును స్వీకరిస్తున్న సమయంలో, ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం గోపరాజు, యాదగిరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం. భూమికి సంబంధించిన పౌతి ప్రక్రియ రైతులకు అత్యంత కీలకమైనది. కుటుంబ సభ్యుడి మరణం అనంతరం, భూమి వారసత్వాన్ని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసుకునేందుకు, రైతులు తహసీల్దార్ కార్యాలయాలను ఆశ్రయిస్తుంటారు. ఇలాంటి సాధారణ రెవెన్యూ సేవకు సంబంధించి, డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలు రావడం నాంపల్లి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. పని కోసం కార్యాలయానికి వచ్చిన రైతు నుంచి, లంచం డిమాండ్ చేశారనే ఫిర్యాదు మేరకే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఆర్ఐ నేరుగా నగదు తీసుకోకుండా, అసిస్టెంట్ ద్వారా డబ్బులు స్వీకరించినట్లు సమాచారం వెలువడటం మరింత ఆసక్తికరంగా మారింది. నగదు స్వీకరణకు ఎవరి ఆదేశాలు ఉన్నాయి, రైతు నుంచి డబ్బులు ఎందుకు డిమాండ్ చేశారు, పౌతి దరఖాస్తు ఏ దశలో ఉంది, ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే అంశాలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కార్యాలయంలోని సంబంధిత రికార్డులు, పౌతి దరఖాస్తు, అధికారుల పాత్రకు సంబంధించిన వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. రెవెన్యూ శాఖలో భూముల వారసత్వ



Press Note No.145 Dated: 28.09.2026

**REVENUE INSPECTOR (RI), O/o THE TAHSILDAR CUM JOINT SUB-REGISTRAR, NAMPALLY MANDAL, NALGONDA DISTRICT & ONE PRIVATE PERSON IN ACB NET.**

On 28.09.2026, the Accused Officer-1 Sri Rallabandi Gopa Raju, Revenue Inspector, O/o The Tahsildar cum Joint Sub-Registrar, Nampally Mandal, Nalgonda District was caught by the ACB, Nalgonda Range unit when he demanded and accepted the bribe amount of Rs.15,000/- from the complainant through A-2 Sri Adulla Yadagiri, Private Person working as an assistant AO-1 for doing an official favor, i.e., "submitting the Panchanama Report prepared in respect of the complainant's agricultural land to the Tahsildar.

The tainted bribe amount of Rs.15,000/- was recovered from the possession of the A-2 at his instance. Thus, the AO performed his duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO-1 & A-2 are being arrested and produced before the Hon'ble Principal Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

**CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):**
In case of a demand for a bribe by any Public Servant, the public is requested to contact the ACB Toll Free Number, i.e., 1064, to take action as per Law. ACB Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), and X (X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is also displayed in all Government Offices and prominent public places to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,



మార్పులు, పౌతి, పట్టాదారు పాసు పుస్తకాలు, మ్యూటేషన్ తదితర వ్యవహారాలు ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడి ఉంటాయి. ఈ పనుల కోసం కార్యాలయాలను ఆశ్రయించే రైతులు, సామాన్య ప్రజలు లంచాల భారాన్ని ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. నాంపల్లి ఘటన కూడా ఇదే తరహా ఆరోపణలకు, బలం చేకూర్చేలా ఉండటంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా నల్గొండ జిల్లాతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో, భూ వ్యవహారాలకు సంబంధించి రెవెన్యూ సిబ్బందిపై అవినీతి నిరోధక శాఖ చర్యలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. నాంపల్లి ఘటనలో అసలు లంచం డిమాండ్ ఎలా జరిగింది, నగదు స్వీకరణ వెనుక ఎవరెవరి పాత్ర ఉంది, రైతు పౌతి పనికి సంబంధించి ఏ స్థాయిలో వ్యవహారం నడిచింది, అనే విషయాలు ఏసీబీ దర్యాప్తులో తేలాల్సి ఉంది. ప్రస్తుతం వెలువడిన సమాచారం ఆరోపణలు, ఏసీబీ చర్యలకు సంబంధించినదే కాగా, కేసులో తుది నిజానిజాలు దర్యాప్తు, అధికారిక కేసు వివరాలు, తదుపరి న్యాయ ప్రక్రియలో వెల్లడికావాల్సి ఉంది.

# సీఎసీ రాజీనామాకు డిమాండ్.. సంగారెడ్డిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ



**సర్ పై నిరసన.. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం**





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. రామ్‌నగర్‌లోని రామ్‌మందిర్ వద్ద జగ్గారెడ్డి ఇంటి నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం నిర్వహించిన సభలో మెదక్ ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు. సర్ ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని కోరారు. ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. తెలంగాణలో సర్ ప్రక్రియపై పార్టీ అప్రమత్తంగా ఉందని తెలిపారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా పలువురు ఓటర్లకు నోటీసులు అందుతున్నాయని, క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న సమస్యలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. మైనారిటీలు, ఎస్సీలు, పేదలు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలను పరిశీలించి అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైన హక్కు అని అన్నారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి తదితరులతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ కుమార్ రాజీనామా చేయాలి

**బీజేపీ చేతిలో కీలుబొమ్మలా మారిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్**

**'ఓటు చోరీ' ఆరోపణలపై నల్లగొండ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా**

**సీఈసీ దిష్టిబొమ్మ దహనం.. కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్....**



**నల్లగొండ న్యూస్. సెప్టెంబర్ 28. క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్), ఓటర్ల పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అభ్యంతరాల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ సూచన మేరకు, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు సురక్షితంగా ఉండేలా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి అని అన్నారు.

**సీఈసీ రాజీనామా చేయాలి. : ఎమ్మెల్యే బాలు నాయక్.....**

ఓటర్ల జాబితా, ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి అనేక అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు కూడా కొన్ని అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించి, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది అని బాలు నాయక్ అన్నారు. ఈ అంశాలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు తొలగించబడ్డాయి, ఎందుకు తొలగించబడ్డాయి, ఏ విధానాన్ని అనుసరించారు అనే విషయాలపై పారదర్శకత అవసరం. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాలి. ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**'ఓటు చోరీ'పై సమగ్ర వివరణ ఇవ్వాలి.....**

కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ఓటు చోరీ ఆరోపణలపై సమగ్ర, స్వతంత్ర పరిశీలన జరగాలని బాలు నాయక్ కోరారు. ఎస్ ఐ ఆర్ లో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, ఓటర్ల డేటా నిర్వహణ తదితర అంశాలపై వచ్చిన అభ్యంతరాలకు ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని అన్నారు.

ఓటు అనేది ప్రజల ప్రజాస్వామ్య హక్కు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత ఉండాలి. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో తన నిరసనను తెలియజేస్తోంది అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు....**

నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో చేపడుతున్న నిరసనల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు..

# భారత విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలి.

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్ డిమాండ్.**

**భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలి.**

**ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు గుండ్ల.అశోక్ పిలుపు.**

**షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలనీ భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలనీ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్, మండల అధ్యక్షుడు గుండ్ల.అశోక్ పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలనీ,ఆయన ఆశయాలను స్మరించుకుంటూ నేటి యువత భగత్ సింగ్ చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. భగత్ సింగ్ కలలుగన్న దోపిడీ రహిత, సమానత్వ సమాజ నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదని, అందుకోసం యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చదువుకున్న ప్రతి యువకుడికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని, విద్యా--వైద్య రంగాలను వ్యాపార వస్తువులుగా కాకుండా ప్రజల హక్కులుగా గుర్తించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించి ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను నిలిపివేయాలని కోరారు. సమాజంలో పెరుగుతున్న సామాజిక, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అన్నారు.అలాగే మత విద్వేషాలు, విభజన రాజకీయాలు దేశ ఐక్యతకు ప్రమాదకరమని పేర్కొంటూ,భగత్ సింగ్ నిలబెట్టిన లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.భారత విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలనీ భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్ బాలకృష్ణ, షేక్ మహమూద్,కంపల్లి కళ్యాణ్, మామిడి చెట్ల భగత్ సింగ్, ఎం కృష్ణ, జగన్, మోహిత్ కుమార్, మాజీద్ అలీ ఖాన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ హక్కు కాపాడాలి.. రాజ్యాంగాన్ని రక్షించాలి

**ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఏకపక్ష ధోరణిని సహించం: నీలం మధు**

**ఎస్ఐఆర్ అక్రమాలపై కాంగ్రెస్ నిరసన.. ఈసీ కమిషనర్ రాజీనామాకు డిమాండ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో చోటుచేసుకున్నాయని పేర్కొంటున్న అక్రమాలు, అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఏకపక్ష ధోరణిని సహించబోమని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ లేవనెత్తుతున్న అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం సమగ్రంగా పరిశీలించాలని నీలం మధు కోరారు. పారదర్శక విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతలు వినతిపత్రం అందజేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, టీపీసీసీ నేత అనంతకిషన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా, మున్సిపల్ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

